

# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణ జిల్లాలు

ఆదివారం 27- 04 - 2025

4 పేజీలు



# రాజధాని నిర్మాణానికి భూములను త్యాగం చేసిన రైతులను గౌరవించుకునే సభ





పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ మే 26 మనం ప్రతినిధి మే నెల రెండో తేదీన రాజధాని నిర్మాణానికి భూమి ఇచ్చిన రైతులకు ప్రధాని చేతుల మీదుగా సన్మానం చేసే కార్యక్రమం అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ప్రధాని మోదీ సభ ఏర్పాట్లను అధికారులతో కలిసి ఈరోజు సాయంత్రం మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు...రెండో తారీకు మోడీ సభకు నాలుగు లక్షల నుండి ఆరు లక్షల వరకు ఐదు ఆరు జిల్లాల నుండి రావడానికి ప్రజలు ఆసక్తి వ్యక్తం అని అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఎల్లుండి ఎస్పీబీ సిబ్బంది వచ్చి ప్రదేశాన్ని పరిశీలించిన తర్వాత ఇంకా ఏమైనా ఏర్పాట్లు కావాలేమో పునర్ పరిశీలిస్తాం అన్నారు. అవసరమైనంతవరకు వరకు సీడ్ యాక్సెస్ రోడ్డు ని పూర్తిగా ఉపయోగించుకొని ఆరోజు అవసరమైతే వెస్టన్ బైపాస్ రోడ్డుని కూడా ఉపయోగించుకోవాలని చూస్తున్నాము అన్నారు. ట్రాన్స్పోర్ట్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఆ రోజు ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఉండేలా సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సి ఆర్ డి ఏ అధికారులు ఇతర అధికారులు పలు సూచనలు ఇచ్చారు.,రాజధాని రైతులను ఒక ముగ్గురిని డయాస్ మీదకి ఆహ్వానించి వారిని గౌరవించడం జరుగుతుంది. అదేవిధంగా స్క్రీన్ మీద రైతులు చేసిన త్యాగాలను బట్టి ఒక షార్ట్ ఫిలిం ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రాజధానులు భూమి ఇచ్చిన రైతులకు ప్రధాని చేతుల మీదుగా సన్మానం చేసే కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే సభావేదిక వద్దకు వెళ్లేందుకు అవసరమైన రోడ్ల ను మంత్రి పరిశీలించారు. సుమారు రెండు గంటల పాటు సుడిగాలి పర్యటన చేశారు. ప్రధాని మోదీ పాల్గొనే సభా వేదిక వద్దకు ప్రజలు చేరుకునేలా 8 మార్గాలను సిద్ధం చేస్తున్నారు. రాజధాని అమరావతి పునర్మిర్మాణ పనుల ప్రారంభానికి శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా అమరావతి పనులు రీలాంచ్ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మే రెండో తేదీన ప్రధాని మోడీ అమరావతికి రానున్నారు. ప్రధాని పర్యటన విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. ప్రధాని సభకు వచ్చే వాహనాల కోసం మొత్తం 11 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటుచేస్తున్నారని మొత్తం 8 రోడ్ల ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చున్నారు.

# ధాన్యం కొనుగోలు చేసేవరకు ఉద్యమమే..



## • వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు

రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రియల్ 26 : ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో రైతుల పండిరచిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, గిట్టుబాటు ధరకి ధాన్యం కొనకపోతే నష్టపోతున్న రైతుకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఅండగా నిలబడి పోరాటం చేస్తుందని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొండాల రకం ధాన్యం కొనక రైస్ మిల్లర్స్ వల్ల రైతులు నష్టపోతున్నారు.... రైతు ధాన్యం పట్టుకెళ్తుంటే టార్గెట్ అయిపోయిందని వెనక్కి తిప్పి పంపిస్తున్నారని వేణు ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర ప్రకారం రైతులు పండిరచిన చివరి గింజ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేసారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా ఉంటే ఇప్పుడు భయపడుతున్నారని, జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. వైసిపి ఏర్పాటు చేసిన ఆర్‌బికెలు, ఈ క్రాప్ బుకింగ్‌లు తీసేసారని ఎద్దేవా చేసారు. చంద్ర బాబుతో పాటు కూటమి నాయకులు, పవన్ కళ్యాణ్ కూడా బీసీలకు అనేక హామీలు ఇచ్చారు...మేనిఫెస్టో పవన్ కళ్యాణ్ కూడా సంతకం చేశారని తెలిపారు. 50 ఏళ్లు పైబడిన బీసీ కుటుంబాల్లో ఉన్న వ్యక్తులకు పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, అప్పుడే ఏడాది కావస్తోందని, అది అమలు చేయాలని వైఎస్ఆర్సిపి గుర్తు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం అప్పులు ఎక్కువ చేసింది అని తప్పుడు లెక్కలు చూపించి దుష్ప్రచారం చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కాలంలో లక్ష 47వేల కోట్లు అప్పులు చేసిందన్నారు. ఇప్పుడు మత్స్యకార భరోసా 258 కోట్లు ఒక్కొక్కరికి 20 వేల చొప్పున ఇస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించడం సంతోషమేనని, అయితే పెన్షన్లను ఎలాగైతే పెంచి ఇచ్చారో అలాగే మత్స్యకారులకు కూడా మరొక 20 వేల చొప్పున పెంచి ఇవ్వాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు వదిలేసి రాజధాని రాజధాని అంటున్నారు.... అప్పులు చేసిన కట్టాలని నారాయణ ఆశ.....అందులో వచ్చే కమిషన్ కోసం ఆరాటపడుతున్నారని ఆరోపించారు. పోలవరం 2027 కి పూర్తయితే చాలా సంతోషం...గతంలో కూడా నిర్మాణంలో ప్రోటోకాల్ పాటించలేదన్నారు. పోలవరాన్ని విభజన హామీల్లో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది....కానీ సంపద సృష్టి కోసం పోలవరం తీసుకుంది చంద్రబాబేనని వ్యాఖ్యానించారు.

# బాబోయ్ కోతులు.....

# వాటి దాడుల నుండి కాపాడండి మహాప్రభో

జీలుగుమిల్లి మండల కేంద్రంలో కోతుల దాడులకి బెంబేలెత్తుతున్న గ్రామస్తులు.

శుక్రవారం స్థానిక జెడ్పి హైస్కూల్ లో ఆడుకుంటున్న బాలుడిపై కోతులు దాడి.

కోతుల దెబ్బకు ఇళ్లలోనుండి ఒంటరిగా బయటకు రావడానికే భయపడుతున్న మహిళలు,పిల్లలు.

అధికారులు కోతులను పట్టి అడవిలో వదలాలని వేడుకుంటున్న గ్రామస్తులు.





**జీలుగుమిల్లి, ఏప్రిల్ 26(మనం న్యూస్):** మండలకేంద్రమైన జీలుగుమిల్లి గ్రామంలో కొంతకాలం నుండి కోతుల బెడద ఎక్కువయ్యిందని, నిత్యం అవి మనుషులపై దాడిచేస్తూ తీవ్రంగా దాడిచేస్తున్నాయని బాబోయ్ కోతులు... అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రంలో కోతుల సంఖ్య పెరుగుతూ వస్తున్నాయి,ఒకప్పుడు ఈ దరిదాపుల్లో ఎక్కడా కోతులు కనిపించేవి కావు కానీ కొన్ని సంవత్సరాల క్రితం ఎక్కడినుండో గ్రామానికి వచ్చిన కోతులు పదుల సంఖ్య నుండి వందల సంఖ్యలోకి చేరి గ్రామస్తులు,ప్రయాణికులపై నిత్యం దాడులు చేయడంతో గ్రామస్తులు కోతులు పేరెత్తితేనే బెంబేలెత్తుతున్న పరిస్థితి నెలకొంది.దానికి నిదర్శనంగా శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో ఆడుకొంటున్న ఒక బాలుడిపై కోతులు దాడిచేయడంతో తీవ్ర గాయలపాలయ్యాడు.కోతులు బాలుడి చేతి కండను పీకేయడంతో తీవ్రగాయమైంది వెంటనే తల్లితండ్రులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స అనంతరం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్ళి వైద్యం చేయిస్తున్నారు.గతంలో కూడా కోతులు ఇళ్లలో పనిచేసుకుంటున్న మహిళలు, ప్రధాన సెంటర్ లోని బస్ స్టాండ్ వద్ద ప్రయాణికులు,చిన్న పిల్లలపై దాడిచేసిన సంఘటనలు ఉన్నాయి.ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి,జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణాలలో చెట్లు ఎక్కువగా ఉండడంతో కోతులు వాటిపై ఉంటూ ఆహారంకోసం వెదికే క్రమంలో మనుషులపై దాడులు చేస్తున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు.అడవిలో అయితే వాటికి ఆహారం ఏదో ఒక చెట్లకు కాసే పండ్ల రూపంలో దొరికేదని కానీ అవి నివాసాల మధ్య ఉండడంతో ఎవరి చేతులోనైనా పండ్లు లేదా తినుబండారాలు కనపడితే వారిపై దాడిచేసి తినే పదార్థాలను తీసుకుపోయే క్రమంలో మనుషులపై దాడిచేస్తున్నాయని తెలిపారు గ్రామస్తులు.ముఖ్యంగా మహిళలు,చిన్న పిల్లలు ఇళ్లలోనుండి ఒంటరిగా బయటకు రావాలంటేనే భయపడుతున్నారని ఎక్కడ,ఎప్పుడు కోతులు ఎటువైపు నుండి వచ్చి దాడిచేస్తాయోనని భయపడాల్సిన వస్తుందని వాపోతున్నారు.ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన లేదని నిరంతరం మహిళలు,పిల్లలపై కోతులు చేస్తున్న దాడులను దృష్టిలో పెట్టుకుని సంబందిత అధికారులు కోతులను పట్టి తీసుకువెళ్లి అడవిలో వదిలితే అవి స్వేచ్ఛగా అడవిలో ఆహారాన్ని తీసుకుంటూ గ్రామాలలోకి రాకుండా ఉంటాయని గ్రామస్తులు కోరుతున్నారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించుటకు కృషి

మంత్రి నిమ్మల రామానాయుడు హామీ.



పాలకొల్లు, ఏప్రిల్ 26,మనం ప్రతి నిధి వైద్య ఆరోగ్యశాఖలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మరియు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ గత ఆరు సంవత్సరాలుగా పనిచేయుచున్నారు వీరు యొక్క సమస్యలను పరిష్కరించుటకు గత వారం రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టి ఉన్నారు అందులో భాగంగా ఈ రోజున పాలకొల్లు నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు గారిని కలిసి వినత పత్రం సమర్పించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు దీనికి రామానాయుడు గారు స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఉద్యోగులు వేరు ప్రభుత్యం వేరు కాదని అంతా కలిసి పని చెయ్యాలని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి మీ యొక్క సమస్యలు పరిష్కారించడానికి నేనెప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు.పాలకొల్లు యన్ జి జి వో అధ్యక్షులు గుడాల హరిబాబు. ఏ పి ఎం సి ఏ జిల్లా అధ్యక్షులు శిరీష రాణి. కార్యదర్శి రామరాజు వారి సమస్యలను రామానాయుడు గారికి వివరించారు. వాటిలో ముఖ్య సమస్యలు. గత ఎనిమిది నెలలుగా పెండింగ్ లో ఉన్న ఇన్సెంటివ్ ఉన్న వెంటనే విడుదల చేయాలని. ఈపీఎఫ్ పునరుద్ధరించాలని. నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులతో సమానంగా ప్రతి సంవత్సరము ఇంక్రిమెంట్ 23% ఇవ్వాలని. ఇంటి అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలని. ఆరు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన వారి సర్వీస్ ని క్రమబద్ధీకరించాలని.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేయుచున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# దివ్యాంగుడిని గౌరవించిన మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ ఏప్రిల్ 26 మనం న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మానవీయతకు చిరునామాగా నిలిచారు. తెనాలి క్యాంపు కార్యాలయంలో వచ్చిన ఓ దివ్యాంగుడు తన సమస్యలను అర్జీ రూపంలో అందించేందుకు రాగా, మంత్రి స్వయంగా నేలపై కూర్చుని ఆ దివ్యాంగుడిని సమస్యను ఆలకించారు. అర్జీని స్వీకరించిన అనంతరం సంబంధిత అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# అమ్మ చల్లని చూపు ప్రజల అందరిపై ఉండాలి

జిల్లా టిడిపి అధ్యక్షురాలు అనంత కుమారి.





ఆలమూరు ఏప్రిల్ 26 మనం న్యూస్. అమ్మవారి చల్లని చూపు ప్రజల అందరిపై ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి పేర్కొన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఆరాధ్య దైవమైన ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకంబిక అమ్మవారిని అనంత కుమారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది పాడిపంటలతో అన్నదాతల ముఖంలో చిరునవ్వులు చిందించాలని, ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈమె వెంట రాష్ట్ర మహిళా నాయకురాలు దండంగి మమత, వైట్ల శేషబాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం నేత శ్రీనివాస రావుకు డిప్యూటీ స్పీకర్ క్షమాపణ చెప్పాలి



( ఉండి ఏప్రిల్ 26 మనం న్యూస్ ) ప్రజా ఉద్యమాల సారథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు కు డిప్యూటీ స్పీకర్ క్షమాపణ చెప్పి నోటిని శుద్ధి చేసుకోవాలని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజుకి సిపిఎం శ్రేణులు హెచ్చరించాయి శనివారం భీమవరంలో శ్రీనివాసరావు ఉండి యం.యల్ .ఏ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సిపిఎం దాని అనుబంధ సంఘాలు నిరసన వ్యక్తం చేశారు. అబద్ధాలు అనుచిత వ్యాఖ్యల ద్వారా సమస్యలు పరిష్కారం కావని చిత్తశుద్ధి ఉంటే సక్రమంగా సమాధానం చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి వాసుదేవరావు యం.యల్.ఏను డిమాండ్ చేశారు నిరంతరం ప్రజల పక్షాన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే సిపిఎం పై ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు అధికార మదంతో మాట్లాడిన మాటలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని అన్నారు. బతికి పోయావు అని బెదిరింపులకు దిగడం ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజలకు ఏమి చెప్పాలనుకుంటున్నారో, నేర్పాలనుకుంటున్నారో పరిశీలన చేసుకోవాలని అన్నారు. కోట్లాది రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని పేదల ఇళ్ళను కూలగొట్టడం గురువింద గింజ సామెతను గుర్తు చేస్తుందని అన్నారు. ఒక ఊళ్లో గుడిసెలు పీకితే తప్ప మరో ఊర్లో మంచినీళ్లు అందించలేరా దీనినే అభివృద్ధి, ప్రజా పరిపాలన అంటారా అని ప్రశ్నించారు. గ్రామంలలో డ్రైనేజీ లు, వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు కట్టించలేరా నియోజకవర్గంలో ఆక్రమణకు గురైన వందల ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోగలరా చేతనైతే అలాంటి పనులకు శ్రీకారం చుట్టాలన్నారు. పదవుల కోసం ఓట్ల కోసం నానా గడ్డి కరిచే మీలాంటి వాళ్లకు కమ్యూనిస్టులు గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం వైకుంఠ రావు, చల్ల బోయిన వెంకటేశ్వరరావు, డి త్రిమూర్తులు, ఎం ఆంజనేయులు, డి నాగు, పులి అప్పన్న, తదితరులు పాల్గొన్నారు..

## బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యం

**– మానసిక రోగి మార్గాన్ని భరత్**

**– అభివృద్ధి నిమిత్తం వైసీపీ లో గుప్పెడు మట్టి కూడా వెయ్యలేదు**



**రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రియల్ 26:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లా లో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని దానిని ఓర్వలేని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఎంపీ పురందేశ్వరిపై వ్యంగ్యంగా మాట్లాడడం సబబుకాదని, బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యమని తూర్పుగోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆరోపించారు. శుక్రవారం స్థానిక బీజేపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ఎంపీ పురందేశ్వరి లాంటి వ్యక్తి తూర్పు గోదావరి జిల్లాకు ఎంపీ గా రావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. పొత్తులో భాగంగా ఎంపీ మరియు ఎమ్మెల్యే లు సమిష్టి కృషి తో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చెయ్యాలనే సదుద్దేశంతో రూ. 2కోట్లతో 62.5 (%ెఝు%)కేవీఏ జనరేటర్, అధునాతన అంబులెన్స్, 20 ఇన్వర్టర్లు, మరిన్ని సామాగ్రి దానికి అభినందించాల్సింది పోయి.. మానసిక రోగి వలే మతిభ్రమించిన భరత్ నాహయాంలో మాత్రమే అభివృద్ధి జరిగిందని దానిలో భాగంగానే మెడికల్ కాలేజ్ వచ్చిందని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజ్ శాంక్షన్ చేసే ఆథారిటి కేంద్రానికి మాత్రమే ఉంటుందని గుర్తు చేశారు. నీ అసమర్థత కారణంగా అల్లు రామలింగయ్య హెూమియో ఆసుపత్రిలో పీజీ సీట్లు పోయాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర ఆయుష్ మంత్రి తో మాట్లాడి తిరిగి పీజీ సీట్లు తీసుకువచ్చిన ఘనత ఎంపీ పురందేశ్వరికే దక్కిందన్నారు. మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జాప్యం కావడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేసి వెళ్లిపోవడం జరిగిందని, ఎంపీ పురందేశ్వరి శ్రద్ధచూపి యుద్ధ ప్రాతిపదికన ఫ్లై ఓవర్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. సిటీలో డివైడర్ల మధ్య గ్రీనరీ, వై.జంక్షన్ నుంచి లాలాచెరువు వరకు రోడ్డు సుందరీకరణ, క్వారీ మార్కెట్ సెంటర్లో పార్లమెంట్ నమూనాతో అంబేద్కర్ విగ్రహం, గోదావరి బండ్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు చేశామని మీరు చెప్పిన ఇవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం సహకారంతో అమృత పథకం ద్వారా జరిగిన పనులు మాత్రమే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి నిమిత్తం వైసీపీ పాలనలో గుప్పెడు మట్టి కూడా వెయ్యలేదన్నారు. నీ హయంలో కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు , అనపర్తి పలు నియోజకవర్గాల్లో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చని దాఖలాలు అనేకం ఉన్నాయని ఎద్దేవ చేశారు. నీ హయంలో చేసిన అభివృద్ధి పనులు 100శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసినవని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక, రాజమండ్రి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ఎనుముల రంగబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బురా రామచంద్రరావు, నాయకులు లలిత్ జైన్, పోనంగి పవన్, బి.వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో వాహన తనిఖీలను చేపట్టిన పేట పోలీసులు





జగ్గయ్యపేట ఏప్రిల్ 26 మనం న్యూస్ జగ్గయ్యపేట జాతీయ రహదారిపై చిలకల్లు టోల్ ప్లాజా వద్ద, అలానే జగ్గయ్యపేట పట్టడానికి వచ్చే కోదాడ రోడ్డు లో అండర్ బైపాస్ వద్ద పోలీసులు వాహన తనిఖీలను చేపట్టారు. చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు టోల్గేట్ వద్ద వాహన తనిఖీలను నిర్వహించారు. జాతీయ రహదారిపై హైదరాబాద్ వైపునుంచి వస్తున్న వాహనాలను బస్సులను ముమ్మర తనిఖీలను నిర్వహిస్తున్నారు.

**జగ్గయ్యపేటలో**

జగ్గయ్యపేట పట్టణానికి విచ్చేసే కోదాడ రోడ్డు అండర్ బైపాస్ వద్ద జగ్గయ్యపేట ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పట్టణంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. వచ్చేనెల రెండవ తేదీన రాజధాని నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్న సందర్భంగా ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ వాహన తనిఖీలను చేపట్టినట్లు తెలుస్తోంది.

### వేదాద్రి దేవస్థానం అర్చకులు వేదాంతం లక్ష్మీనరసింహచార్యులు భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ నేత తన్నీరు నాగేశ్వరరావు



జగ్గయ్యపేట ఏప్రిల్ 26 మనం న్యూస్ శుక్రవారం మృతి చెందిన వేదాద్రి దేవస్థానం పూర్వ ప్రధాన అర్చకులు వేదాంతం లక్ష్మీనరసింహాచార్యులు భౌతికకాయాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు సందర్శించి నివాళు లర్పించారు. పట్టణంలోని డాలర్స్ కాలనీలో లక్ష్మీనరసింహాచార్యులు గృహానికి వెళ్లి వారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుమారులు వేదాద్రి దేవస్థానం ప్రధాన అర్చకులు వేదాంతం శ్రీధరాచార్యులు వారి సోదరులను కుటుంబ సభ్యులను తన్నీరు నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు మాజీ యార్డ్ వైస్ చైర్మన్ గూడపాటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

### జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో బండిపాలెం లో ఉచిత వైద్య శిబిరం



జగ్గయ్యపేట ఏప్రిల్ 26 మనం న్యూస్జగ్గయ్యపేట మండలం బండి పాలెం గ్రామంలో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత వైద్య శిబిరంలో భాగంగా శనివారం శంకర్ నేత్రాలయం విజయవాడ కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి శ్రీకాంత్ ఆర్థోపెటిక్ నిపుణులు, డాక్టర్ కృష్ణ చైతన్య జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్ డాక్టర్లు సంయుక్తంగా నిర్వహించిన శిబిరంలో 236 మంది కి పరీక్షలు చేయగా వారిలో కంటి పరీక్షలు చేసిన వారి లో 87 మంది శుక్లములు ఉన్నవారుగా ,90 మంది కి కళ్ళజోడుల అవసరమైన వారుగా నిపుణులు గుర్తించినారు. త్వరలో వారికి ఫౌండేషన్ సహకారంతోఆపరేషన్లు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు, కళ్ళజోడులు అవసరమైన వారికి త్వరలో కళ్ళజోడులు ఇవ్వటం జరుగుతుంద నీ తెలిపారు. అలాగే జనరల్ మెడిసిన్ విభాగంలో105 మందికి అధికంగా బీపీ షుగర్లు ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది, మోకాళ్లు, కీళు నొప్పులు ఉన్నవారికి ఉచితంగా మందులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం , వైవిఎస్ రెడ్డి ,జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు ఫౌండేషన్ సభ్యులు రఘురాం చౌదరి , గ్రామ సర్పంచ్ నెమలి ఎలిశమ్మ , మాజీ సర్పంచ్ పెంటల కోటేశ్వరరావు (పూర్ణ) , అడుసుమల్లి ప్రభాకర్ , కాసరగడ్డ జనార్దన్ , గ్రామ పార్టీ అధ్యక్షులు న్నమూరి రమేష్ ,తాటి రామారావు, అడుసుమల్లి పిచ్చయ్య, స్వామి, రవి, కాసర్గడ్డ వెంకటేశ్వరరావు గ్రామ ఆశ వర్కర్లు, గ్రామ వైద్య సిబ్బంది, తదితరులు అందరూ ఈ శిబిరంలో పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

## దీపం” సిలెండరుకు డెలివరీ చార్జీలు తీసుకోవద్దు

- **ఐవిఆర్ఎస్ ద్వారా రాజమండ్రి ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు**
- **నగరంలోని గ్యాస్ డెలివరీ కార్మికుల సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రియల్ 26:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “దీపం” పథకంలో ఇళ్ళకు సిలెండర్ ఇచ్చినప్పుడు డెలివరీ చార్జీలు తీసుకోవద్దని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) గ్యాస్ డెలివరీ కార్మికులకు సూచించారు. శనివారం నగరంలోని గ్యాస్ డెలివరీ కార్మికులతో సమావేశం అయిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ దీపం పథకంలో గ్యాస్ పొందిన వారినుంచి ఐవిఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం సమాచారం సేకరించిందని ఆ సమయంలో దీపం లబ్దిదారులు గ్యాస్ డెలివరీ బాయ్ డెలివరీ చార్జీలు తీసుకున్నట్లు ఫీడ్ బ్యాక్ ఇచ్చారని,ఈ సమాచారం తనకు ఇబ్బంది కలిగించిందని అన్నారు.కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దీపం పథకంలో ఇకపై గ్యాస్ డెలివరీ చేసేటపుడు దయచేసి డెలివరీ చార్జీలు తీసుకోవద్దని ఆయన కోరారు. గ్యాస్ డెలివరీ కార్మికుల ఇబ్బందులు, సమస్యలు తనకు తెలుసని, వారి కష్టానికి తగిన ప్రతిఫలం ఆశించడంలో తప్పులేదని కాని దీపం పథకం సిలిండర్లు ఉచితంగా డెలివరి చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచించారు. గ్యాస్ డెలివరీ కార్మికులకు మెరుగైన అగ్రిమెంటు చేయించడానికి తనవంతు కృషి చేస్తానని, ఇప్పటికే ఆయా గ్యాస్ ఏజెన్సీల యజమానులతో మాట్లాడానని వారంతా సానుకూలంగా ఉన్నారని ఆయన అన్నారు.కార్మిక శాఖ అధికారులతో కూడా చర్చలు జరిపామని గ్యాస్ డెలివరీ కార్మికులకు పీఎఫ్, ఇఎస్ఐ, ఇతర బెనిఫిట్స్ అన్నీ అందేలా అధికారులు కూడా కృషి చేస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు.గ్యాస్ డెలివరీ కార్మికులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తమ కూటమి నాయకులు నల్లం శ్రీను, నందివాడ దినేష్, ఇతర నాయకులు గ్యాస్ డెలివరీ కార్మికులకు అందుబాటులో ఉంటారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నాయకులు మరుకుర్తి రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో వ్యవస్థలు అని విధ్వంసం

**ప్రజలకు సమాధానం చెప్పుకోలేక డైవర్షన్ పాలిటిక్స్**

**నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**





జగ్గయ్యపేట ఏప్రిల్ 26 మనం న్యూస్ చంద్రబాబు పాలనలో వ్యవస్థలన్నీ విధ్వంసం అవుతున్నాయని ప్రజా సమస్యలపై న,ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక ప్రతి విషయాలలోనూ డైవర్షన్ పాలిటిక్స్ ను అనుసరిస్తున్నారని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.జగ్గయ్యపేట పట్టణంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు శనివారం మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వం పై తన్నీరు నాగేశ్వరరావు మండిపడ్డారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ.....బికూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందనీ ప్రజా సమస్యలను పరిష్కరించలేక చేసిన వాగ్దానాలను అమలు చేయలేక ప్రతిరోజూ డైవర్షన్ పాలిటిక్స్ అమలు చేస్తున్నారనిఅన్నారు.ఒక రోజు లడ్డూ, మరోరోజు బోటు.. ఇంకోరోజు ఐపీఎస్ అధికార్ల అరెస్టులు అంటారు. కరెంటు బిల్లులు షాక్ కొట్టేలా పెంచి దాని గురించి అడిగితే ఆయన చేసిన లిక్కర్ స్కాంను మరలా ఇంకొకరు మీద రుద్ది అరెస్టు చేస్తా రన్నరు.ప్రతి రోజూ ఒక డైవర్షన్ టాపిక్, ప్రతి రోజూ ఒక డ్రామా. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పాలన జరుగుతుందనీ సంక్షేమ పథకాల గురించి అడిగితే అక్రమ అరెస్టులు చేసి సామాన్య ప్రజల్ని ఇబ్బంది పెడతారు, లేకపోతే వారిపై దాడి చేసి గొడవకు దిగి తప్పుడు కేసులు బనాయిస్తార నీ ఆరోపించారు.రాష్ట్రంలో ఖజానా మొత్తం అప్పుల భారం రూపాయికి కేజీ ఉల్లిగడ్డలు రావు కానీ ఊరు పేరు లేని కంపెనీకి మాత్రం ఎకరం 99 పైసలకే వందల ఎకరాలనుకట్ట పెడతారు అన్నారు.ఊరుపేరు లేని కంపెనీలకు భూములు కేటాయించి వాటిని కమీషన్ల రూపంలో కొట్టేయడం చంద్రబాబు నాయుడు కి మొదట్నుంచి ఉన్న అలవాటు అని ఆరోపించారు. గతంలో ఐఎంజీ భారత్ సంస్థకు హైదరాబాదులో వందల ఎకరాలు ఇచ్చినట్లే ఇప్పుడు కూడా ఊరూ పేరూ లేని ఉర్సా అనే కంపెనీకి కోట్ల విలువైన భూములు కేటాయించారు. ఆ కంపెనీలు వచ్చేది లేదు ఉద్యోగాలు ఇచ్చేది లేదు కానీ ప్రభుత్వ భూములు మాత్రం హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి.ప్రభుత్వం వచ్చి 11 నెలలు అవుతున్న రైతులను పట్టించుకోని దాఖలాలే లేవు, రైతుకు అందాల్సిన సహాయం ఇంతవరకు అందక మరోపక్క గిట్టుబాటు ధరలు లేక రైతులు రోడ్డున పడ్డారు.రాష్ట్రంలో ఏ మూలన ఏ విషయం తీసుకున్నా సరే గందరగోళంగా ఉంది పాలనపై దృష్టి లేదు, రెడ్ బుక్కు రాజ్యాంగమే ఒక పాలనగా వ్యవహరిస్తున్నారు అని ఆరోపించారు.వ్యవస్థలు పూర్తిగా అధ్వాన్నమైన పరిస్థితుల్లో నీరుగారి పోయాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి కాక మునుపు 66.60 లక్షల పెన్షన్లు ఉంటే.. 12 నెలల కాలంలో జరిగిందేమిటంటే 4 లక్షల పెన్షన్లు ఊడగొట్టారు. ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వకుండా ఉన్న పెన్షన్లు తీసేశారు. ఇదీ చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సాధించిన ఘనత అని ఎద్దేవా చేశారు. అవినీతి విచ్చల విడిగా పెరిగిపోయింది. ఏ గ్రామంలో చూసినా బెల్టుషాపులు గుడి, బడి పక్కనే కనిపిస్తున్నాయి. ఏ బెల్టు షాపు చూసినా షాపుల్లో ధర కన్నా రూ.20 ఎక్కువే అమ్ముతున్న పరిస్థితి కళ్లముందే కనిపిస్తోం ది అన్నారు.ఇసుక మన హయాంలోకన్నా రెండింతలు రేటుకు అమ్ముతున్నారు. మన హయాంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది. మట్టి, మైనింగ్ నాకింత నీకింత అని దోచుకుని తింటున్న పరిస్థితి రాష్ట్ర మంతా కనిపిస్తుంది. దీన్నుంచి డైవర్షన్ చేయడానికి రోజుకొక డైవర్షన్ టాపిక్ ఎంచుకుంటున్నారు.ఎన్నికల ముందు కరెంటు ఛార్జీలు పెంచను అంటూ ఊదరకొట్టి, అధికారంలోకి రాగానే బాదుడే బాదుడు అదనపు ఛార్జీలు ప్రజలపై భారం మోపారని అన్నారు.సూపర్ -6 అమలు చేయకుండా చంద్రబాబు మోసం చేస్తున్నా.. ఎందుకు ప్రశ్నించడం లేదు పవన్ కళ్యాణ్ అని ప్రశ్నించారు.ఇంకనైనా మీ డైవర్షన్ పాలిటిక్స్ మానుకోండి ప్రజలకు మీరు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చండి, ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండి కొట్టకండి, హామీలు ఎప్పుడు నెరవేస్తారో చెప్పండి అని తీవ్రంగా మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగ సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి వేముల బేబీ రాణి కి ఆత్మీయ సత్కారం

నూతనంగా నియమితులైన రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి వేముల బేబీ రాణి ని శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆత్మీయ సత్కార నిర్వహించి అభినందించారు. అలానే రాష్ట్ర సంచార జాతుల అధ్యక్షునిగా నియమితులైన చిల్లకల్లు గ్రామానికి చెందిన గోరంట్ల శ్రీనివాసరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీల సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ ,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్ ,రాష్ట్ర చేనేత విభాగ అధికార ప్రతినిధి పెంటే శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జవ్వాజి నరసింహారావు ,పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు తదితర నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సేవలో కూటమి ప్రభుత్వం



**కోటి రూపాయలతో మూడు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి రామానాయుడు.**

పాలకొల్లు, ఏప్రిల్ 26,మనం ప్రతినిధి : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతాంగ సేవలోనే పనిచేస్తుందని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన మన రైతు మన రామానాయుడు కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు మండలం మూడు గ్రామాల్లో కోటి రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాలకొల్లు రూరల్ గ్రామంలో 17.69 లక్షలతో పెద గరువు ఆవ డ్రైన్ బ్రిడ్జ్ దగ్గర ఆవ మీడియం డ్రైన్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, కొత్తపేట గ్రామంలో 37 లక్షలతో దిగమర్రు చానెల్ పై రహదారి గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, పెదమామిడిపల్లి గ్రామంలో 11 లక్షలతో దిగమర్రు చానెల్ పై రహదారి గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, మరో 17.69 లక్షలతో హెచరి దగ్గరలో రాయల కోడు మైనర్ డ్రైన్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, 16 లక్షలతో హెచరి దగ్గరలో రాయల కోడు మైనర్ తవ్వు పనుల ప్రారంభానికి పూజలు జరిపి పనులు మొదలు పెట్టించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో రైతులు,మహిళలు స్వాగతం పలికారు. ఆయన మోటార్ సైకిల్ పై పర్యటిస్తూ ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ 9 నెలల్లో పాలకొల్లు నియోజకవర్గంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి రూ 42 కోట్లతో రైతులకు అవసరమైన పనులను పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. రాష్ట్రంలో నిధులు సమస్య ఉన్నప్పటికీ దశలవారీగా ప్రతిరోజు రైతు పనులను ప్రారంభిస్తున్నామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో రైతులకు అవసరమైన గ్రావెల్ రహదారు నిర్మాణాలను చేపట్టామని నేడు మళ్ళీ ఆ రోడ్లపై రోడ్లు వేస్తున్నామని తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో రైతాంగాన్ని పట్టించుకోలేదన్నారు. పాలకొల్లు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునే విధంగా రాష్ట్రంలోనే పాలకొల్లు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పనిచేస్తున్నానని చెప్పారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీల కలయికతో పది నెలల్లో ఎన్నో మంచి కార్యక్రమాలు అమలు చేశామని, ముఖ్యంగా దేశంలో అత్యధిక మంది కి పెద్ద మొత్తంలో పెన్షన్ అందిస్తున్న ఘనత సాధించమన్నారు. భర్త చనిపోతే భార్యకు తక్షణం పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టేయమన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ పదివేల నుంచి 20,000 కు పెంచి ఇస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మానవత్వం ఉన్న ప్రభుత్వంగా పనిచేస్తుందని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు కోడి విజయభాస్కర్, పాముల రజిని కుమార్, పెచ్చటి బాబు, జీవి, బోనం నాని, ఉన్నమట్ల కబర్ధి, తులా రామలింగేశ్వరరావు, దొడ్డ శ్రీనివాసరావు,సర్పంచ్ కౌరు భారతి, సర్పంచ్ రాపాక కరుణాకర్, తమ్మినీడి చంద్రశేఖర్, కౌరు శ్రీ మురళీకృష్ణ, కౌరు సందీప్ కుమార్ కట్ట మురళీధర్, కేత వీర రాఘవులు, రాపాక దేవిరాజు కుడుకు వెంకటేశ్వరరావు బండి పెద్దిరాజు, గుబ్బల కృష్ణమోహన్, పరువు సామ్యూల్, కౌరు భాస్కర్ బాబు, దిండి లక్ష్మణరావు అంబటి శేషగిరి, కౌరు జానకిరామ్, భూపతి చిన్న పెద్దిరాజు, భూపతి సుబ్బన్న, భూపతి లక్ష్మణరావు, కొండేటి సూర్యానారాయణ రావు, , ఇంటి శ్రీరాముడు, నిల్ల వీరభద్రం , మాతా రత్నరాజు, రాయి ప్రసాద్, సాగ సత్యానారాయణ, మామిడిశెట్టి పెద్దిరాజు, తదితరనాయకులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు కామధేను లో పాడిపశువుల సంరక్షణ కోస స్మార్ట్ యాప్

**ఆవిష్కరించిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని**





హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 26 మనం న్యూస్ ప్రాజెక్ట్ కామదేను వీరవల్లి ఫ్యాక్టరీ కార్యాలయంలో ప్రపంచ పశువైద్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు చేతుల మీదగా యాప్ను ఆవిష్కరించారు. ఇటువంటి యాప్ పాడి పశువుల సంరక్షణ కోసం ఒక డైరీ సంస్థ నిర్వహించడం దేశంలోనే ప్రప్రధమం అని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ కృష్ణమిల్క్ యూనియన్ అహర్నిశలు పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.దానిలో భాగంగా యాప్ ను ఈరోజు ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ యాప్ ద్వారా పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యం, సంతానోత్పత్తి మరియు పోషణను సమర్థవంతంగా నిర్వహించడానికి రూపొందించిన అత్యాధునిక డిజిటల్ వేదిక ఈ యాప్ సమగ్రమైన పశువుల సంరక్షణ ట్రాకింగ్ను అందిస్తుందని అన్నారు.ఇది ముఖ్యంగా పునరుత్పత్తి ఆరోగ్యం, జన్యుపరమైన పర్యవేక్షణ మరియు మొత్తం ఉత్పాదకతను పెంచడంపై దృష్టి పెడుతుందని తెలిపారు. నాణ్యమైన పశు వైద్యం, పాల ఉత్పత్తిని మరింత పెంచే దిశగా మేలు జాతి వీర్యం మరియు తదితర పశు ఆరోగ్య పరిరక్షణ సంబంధిత ఖర్చులు నిమ్మిత్తం సుమారుగా 4 కోట్లు రూపాయలను కృష్ణ మిల్క్ యూనియన్ గత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సమితి పాలకవర్గ సభ్యులు మరియు వెటర్నరీ డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు ని మరియు వెటర్నరీ డాక్టర్లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర్ బాబు ,జిల్లా పాలకవర్గ సభ్యులు దాసరి వెంకట బాలవర్ధన్ రావు ,పల్లగాని కొండలరావు,శనగల వెంకట శివజ్యోతి,మరియు సంఘ అధ్యక్షులు,సమితి వెటర్నరీ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజానికి సేవ చేసే వారే నిజమైన హీరోలు

- దివంగత జక్కిరెడ్డి పెద్ద సుబ్బారెడ్డి సేవలు అమోఘం
- భవానిపురం చర్చి సెంటర్లో మజ్జిగ పంపిణీ కేంద్రం ప్రారంభించిన పశ్చిమ ఏసిపి దుర్గారావు





విజయవాడ ఏప్రిల్ 26. (మనం ప్రతినిధి) సమాజానికి మేలు చేసేవారు ఎప్పుడు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని విజయవాడ పశ్చిమ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ ఎస్ వి కే దుర్గారావు పేర్కొన్నారు. భవానిపురం చర్చి సెంటర్లో శనివారం ఉదయం జక్కిరెడ్డి పెద్ద సుబ్బారెడ్డి స్ఫూర్తితో ఆయన పేరు మీద ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏసిపి దుర్గారావు ప్రారంభించి పలువురికి మజ్జిగ అందజేయడం జరిగింది. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఎంతో దోహద పడతాయని ఆయన పేర్కొన్నారు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టిన నిర్వాహకులు కొండ్రెడ్డి ఓబుల్ రెడ్డి ని, ఆయన మిత్ర బృందాన్ని ఏసిపి అభినందించారు ప్రజలకు ఎప్పుడు మేలు చేయాలని మంచి చేసే వారికి ఎప్పుడు మంచే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో అనేకమంది స్థానిక పెద్దలు ఊర్మిల నగర్ భవానిపురం ప్రాంత వాసులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీ శివ పంచాయతన కృష్ణశిల దేవాలయంలో త్రిపీఠ స్థాపన

**పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు నెట్టెం రఘురాం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తదితర ప్రముఖులు**





జగ్గయ్యపేట ఏప్రిల్ 26 మనం న్యూస్పట్టణంలోని పాలేటి ఒడ్డున సర్వాంగ సుందరంగా నిర్మాణం అవుతున్న శ్రీ శివ పంచాయతన కృష్ణశిల దేవాలయంలో శనివారం త్రిపీఠ స్థాపన మహోత్సవం వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీమంత్రి నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తదితర ప్రముఖులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు.జగద్గురువులు శ్రీశ్రీశ్రీ కాంచీ కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకరవిజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారి దివ్యానుగ్రహంతో...కాంచి పీఠ ఆస్థాన సిద్ధాంతి లక్కావజ్జుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి నేతృత్వంలో (పర్యవేక్షణ)లో పాలేటి నది ఒడ్డున కల శ్రీ శివపంచాయతన కృష్ణశిలా దేవాలయ నిర్మాణము లో భాగంగా శనివారం గర్భాలయ త్రిపీఠ స్థాపన మహోత్సవంలో వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాలలోపాల్గొని ప్రత్యేక పూజలను ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురాం మరియు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, వారి సతీమణి శ్రీరాం శ్రీదేవి దంపతులు. బ్రహ్మ శ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి తదితరులు పట్టణ ప్రముఖులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మరియు వార్డ్ కౌన్సిలర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. అనంతరం అన్న సమారాధనను నిర్వహించారు.

## ద్విచక్ర వాహనం దారులకు హెల్మెట్ పై అవగాహన కలిగిస్తున్న ఆగిరిపల్లి ఎస్ ఐ శుభ శేఖర్



ఆగిరిపల్లి ,ఏప్రిల్ 26 (మనం న్యూస్): ఆగిరిపల్లి నూజివీడు నుంచి విజయవాడ వెళ్లే ప్రధాన రహదారి వడ్లమాను వద్ద ద్విచక్ర వాహనాలు పై ప్రయాణిస్తున్న వాహందారులకు ఆపి హెల్మెట్ ధరించడం వల్ల కలుగు ప్రయోజనాలను వివరిస్తూ . హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం వల్ల యాక్సిడెంట్ అయినా ఎటువంటి ప్రమాదం జరగదని పేర్కొన్నారు. అనంతరం వాహందారుల రికార్డులను తనిఖీ చేసి సక్రమంగా లేని వారికి ఫైనల్ వేయడం జరిగింది.

## గిన్నిస్ ధ్రువ పత్రం అందుకున్న దొంతుకూరు మహిళ



కాట్రేనికోన ఏప్రిల్ 26 మనం న్యూస్ కీబోర్డ్ ప్రదర్శనలో కాట్రేనికోన మండలంలోని దొంతికూరుకు చెందిన ఓ మహిళ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి ధ్రువపత్రం అందుకున్నారు విజయవాడలో హలేల్ సంగీత పాఠశాల ఆధ్వర్యంలో గత ఏడాది ఆన్లైన్ వేదికగా నిర్వహించిన ప్రపంచ స్థాయి కీబోర్డు సంగీత ప్రదర్శనలో దొంతి కుర్రు కు చెందిన సంసాని దివ్య స్వరూప పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో ప్రపంచవ్యాప్తంగా 18 దేశాలకు చెందిన 1046 మంది పాల్గొని కీబోర్డ్ లో తమ ప్రతిభ ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ రికార్డులో చోటు దక్కడంతో పాల్గొన్న భాగస్వాములు అందరికీ గిన్నిస్ ధ్రువపత్రాలు వచ్చాయి. విజయవాడలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హలేలు సంగీత పాఠశాల ప్రతినిధులు దివ్య స్వరూప కు గిన్నిస్ బుక్ సర్టిఫికెట్ను అందించారు. మండలం తరపున గిన్నిస్ రికార్డు లో భాగస్వామ్యులై సర్టిఫికెట్ పొందిన ఆమెను పలువురు అభినందించారు

## ఉగ్రదాడి పై రాము వ్యంగ్యాస్త్రం



అమలాపురం ఏప్రిల్ 26 మనం ప్రతినిధి ఇటీవల కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి కి దేశ వ్యాప్తంగా కవులు, కళాకారులు, ప్రజలు టెర్రరిజానికి వ్యతిరేకంగా తమ నిరసనలు, దాడిలో మృతి చెందిన పర్యాటకులకు తమ సంతాపాన్ని వివిధారూపాల్లో తెలియజేస్తున్నారు. అమలాపురం రూరల్ బండారులంక గ్రామానికి చెందిన వ్యంగ్యాచిత్రకారుడు మాడా రాము ఈ సందర్భంగా గీసిన కార్టూన్ ఆలోచిపజేస్తుంది. టెర్రరిస్టులను తుదముట్టించే పనిలో ఉన్న భారత సైన్యం యొక్క శక్తి, దాయనీయం గా కాల్పులు జరిపిన ముష్కరులకు నరకమే శరణ్యం అన్న భావన ,నేటికీ కాశ్మీర్ భూతాల స్వర్గమే అన్న ఆలోచనల తో సృజనాత్మకంగా గీసిన రాము కార్టూన్ పలువురిని ఆకట్టుకుంటోంది.


## పెనుమల్లె లో ఘనంగా అంబేద్కర్ జయంతి



కాట్రేనికోన ఏప్రిల్ 26 మనం న్యూస్ పూజ్య శ్రీ డా.బి.ఆర్ అంబేద్కర్ వారి 134 వ జయంతి మహోత్సవం శనివారం అంబేద్కర్ యూత్ - పెనుమల్లె(సావరం) ఆధ్వర్యంలో ఘనం గా జరిగాయి..ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధులుగా స్థానిక పార్లమెంటు సభ్యులు హరీష్ మాధుర్ ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు విచ్చేసినారు..మొదటగా అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమల అలంకరణ చేసారుతదుపరిజిఅంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన రక్తదాన శిబిరం ను ఎంమ్మెల్యే గ ప్రారంభించారు.ఔత్సాహిక యువకులు ఉత్సాహంగా రక్త దానం చేశారు..అనంతరం జరిగి గొప్ప బహిర సభలో ఎమ్మెల్యే మరియు ఎంపీ ఇరువురూ ప్రసంగిస్తూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యుల్లో రిటైర్డ్ ఎంప్లాయిస్ కి సన్మానం మరియు అకడమిక్ అఛీవర్స్ కి మరియు యువ కవి ఎలిపే మధుకు సన్మానం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ మండల నాయకులు కొలాటి సత్యంటీడీపీ సీనియర్ నాయకులు నాగిడి నాగేశ్వర రావు మాజీ జడ్పీటీసీ ఇసుకపట్ల వెంకటేశ్వరరావు టీడీపీ మండల అధ్యక్షులునడింపల్లి సుబ్బరాజు దళిత నాయకులు నల్లా నరసింహ మూర్తి సర్పంచ్ లు వంక ఏడుకొండలు గుత్తుల సత్యనారాయణ రంబాల రామారావు (రమేష్ )గంటి సుధాకర్ మోకా రామారావు ఎంపీటీసీ ధనుంజయ తదితర నాయకులు అధిక సంఖ్యలో అంబేద్కరీయులు ప పాల్గొన్నారు

## సేవలోనే నిజమైన.......

**ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాలను ప్రారంభించిన మంత్రి రామానాయుడు**



,పాలకొల్లు, ఏప్రిల్ 26,మనం ప్రతినిధి ధర్మారావు ఫౌండేషన్ చేపట్టే సేవా కార్యక్రమాల ద్వారా నిజమైన సంతృప్తి, ఆనందం సంతోషాన్ని పొందుతానని అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులో ప్రతి ఏటా వేసవిలో మండుటెండలో పట్టణవాసులతోపాటు , గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మజ్జిగ చలివేంద్రాలను శనివారం ఆయన కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. లజపతిరాయ్ పేట సమీప భీమవరం రోడ్డులో, గాంధీ బొమ్మల సెంటర్, పెద్ద గోపురం కూడలి ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మదర్ తెరిసా స్ఫూర్తితో తన తండ్రి పేరిట 2005లో ధర్మారావు ఫౌండేషన్ ఏర్పాటు చేశానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఆనాటి నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు జరుగుతున్నట్లు చెప్పారు. అందులో భాగంగా ప్రతి వేసవిలో ఆసుపత్రి, ఇతర పనుల నిమిత్తం గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చే వారితో పాటు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు గారు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి, ధనాన్ని ప్రకాష్, మేడిశెట్టి కేశవ, అల్లం తాతాజీ, అన్న బత్తుల దుర్గారావు, జనసేన నాయకులు బోనం నరసయ్య తులా రామలింగేశ్వరరావు సడిగం సురేంద్ర కొమ్ముల దినేష్ బిజెపి నాయకులు ఎర్రంశెట్టి పద్మారావు ఉన్నమట్ల కబడ్డీ జక్కంపూడి కుమార్ కొల్లి కొండ కుమార్ బందెల భాస్కరరావు నడిపల్లి రామాంజనేయులు కిలారి రామారావు ఆరు మిల్లు చిన్ని మామిడి శెట్టి పెద్దిరాజు బోనం నాని పీతల శ్రీనివాస్ కొండేటి నరేష్ పాలవలస తులసీరావ్ ఉగాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## పది పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన యుటిఎఫ్



కాట్రేనికోన ఏప్రిల్ 26 మనం న్యూస్ యుటిఎఫ్ కాట్రేనికోన మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్ .ఎస్. సి -25 పరీక్షా ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచి అత్యుత్తమ మార్కులు సాధించిన పలు పాఠశాలల విద్యార్థులు కాట్రేనికోన మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన జడ్.పి.హెచ్.ఎస్ కందికుప్ప హై స్కూల్ నుండి చి. బడుగు శ్రీ రక్షిత (582/600) ను,జెడ్ పి హెచ్. ఎస్. గచ్చకాయల పొర హైస్కూల్ నుండి చి. కలాడి మైథిలి(576/600)ను , జెడ్ పి హెచ్ ఎస్. ప్లస్ కాట్రేనికోన నుండి చి. గుబ్బల రేవతి (573/600) వారినీ ఇంటి వద్ద కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడమైనది.. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులను, తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించడంతో పాటు విద్యార్థులను వారి తల్లిదండ్రులకు చిరు సత్కారం గావించడం అయినది. అదేవిధంగా విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మంచి క్రమశిక్షణతో ఉన్నతమైన చదువులు చదివి భవిష్యత్తులో మరిన్ని విజయాలనందుకోవాలని తద్వారా మంచి అభివృద్ధిలోకి రావాలని మండల శాఖ కార్యకర్తలు, ఉపాధ్యాయులు అందరూ ఆకాంక్షిస్తూ హృదయపూర్వకంగా ఆశీర్వదించి అభినందించడమైనది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కాట్రేనికోన మండల శాఖ అధ్యక్షులు ఎమ్ .కె . పేరి శెట్టి, ప్రధాన కార్యదర్శి ఎం.డి. అబ్దుల్ సత్తార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.గోపాలకృష్ణ,అసోసియేట్ అధ్యక్షులు పి. ఏడుకొండలు, కోశాధికారి బి. ఎస్. న్ . మూర్తి, కె .రేణుక ప్రసాద్,జి. పెద్దిరాజు, వి యు.ఎస్. సాగర్, ఎస్. కె.మస్తాన్ బాబా, పి. జగన్ సి హెచ్. రాంబాబు, బి. సతీష్, బి.బి.. అనంతలక్ష్మి, పి .రమేష్,వి. శ్రీనివాసరావు, బి. సత్యానంద రాజు, వి. వీరభద్రరావు, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఉపాధిహామి కూలీలు

**ఆటోను ఢీకొన్నా ట్రాక్టర్, ఇద్దరి పరిస్థితి విశమం.**

**క్షతగాత్రులను రాజమండ్రి ప్రభుత్వ హాస్పిటల్ లో పరామర్శించిన యువ నాయకుడు బండారు సంజీవ్.**





కొత్తపేట ఏప్రిల్ 26 మనం న్యూస్. ఉపాధి హామీ పనుల నిమిత్తం కొత్తపేట మండలం ఆవిడి గ్రామం చప్పిడి వారి పాలెం నుండి ఉదయం 6 గంటలకు ఆటో లో బయలుదేరిన వెళ్తున్న 8 మంది మహిళలు, ఆటోను ప్రమాదవసాత్తు ట్రాక్టర్ ఢీకొనడంతో 6 గురు మహిళలకు గాయాలయ్యాయి, క్షతగాత్రులను అంబులెన్స్ లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకొన్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సర్యానందరావు కుమారుడు, యువ నాయకుడు బండారు సంజీవ్ రాజమండ్రి ప్రభుత్వ హాస్పిటల్ కి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని డాక్టర్ లతో మాట్లాడారు. గాయపడిన వారు వివరాలు చప్పిడిపాలేం కి చెందిన పితాని సత్యవతి, చప్పిడి గౌరిలక్ష్మీ, గుబ్బల నాగలక్ష్మి, కుడుపూడి నాగమణి, వాళ్ళను కలిసిన సంజీవ్ అధైర్య పడవద్దని అందరికీ అండగా ఉంటామని భరోసా కల్పించారు. అయన వెంట సాధనాల శ్రీనివాస్, అవిడి గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## మోదీ, అమిత్ షా దేశానికి క్షమాపణ చెప్పాలి..

**-ఏఐసిసి సభ్యురాలు అమర్ జహా బేగ్ డిమాండ్**



రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రియల్ 26 : ఇంటెలిజెన్స్ వైఫల్యం, భద్రతా కారణాల వల్లనే దేశంలో ఉగ్రవాదులు చొరబడి పహల్గామ్లో 26 మంది పర్యాటకులను నిర్ధాక్షిణ్యంగా కాల్చి చంపారని దీనికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐసిసి సభ్యురాలు, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్ జహా బేగ్ ఉమర్ డిమాండ్ చేసారు. ఇదే విషయాన్ని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ ప్రస్తావిస్తే దానిపై బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలా కిషోర్ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. షర్మిల పార్టీలు మారి వచ్చారని ప్రశ్నిస్తున్న వారికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి ఎక్కడ నుంచి వచ్చారో గుర్తు లేదా, 10 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా పనిచేసింది ఏ పార్టీలోనో తెలియదా అన్నారు. ది రాజమండ్రి ప్రెస్క్లబ్లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మోదీ దేశానికి ప్రధానిగా ఉన్నారని, ఏ సంఘటన జరిగినా ప్రశ్నించే హక్కు ప్రతీ ఒక్క భారతీయ పౌరుడికి ఉంటుందని, ప్రతిపక్షం ప్రశ్నించకూడదంటే ఎలాగని నిలదీసారు. హత్రాస్, హథువా, మణిపూర్లో దారుణమైన హింస చేలరేగినప్పుడు ఈ బీజేపీ మహిళా మోర్చా నాయకులు ఏమైపోయారని ప్రశ్నించారు. పెహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిని దేశం యావత్తు ఖండిస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడిరదని గ్రహించాలన్నారు. షర్మిళకు మోదీని విమర్శించే స్థాయి, అర్హత లేదని బీజేపీ మహిళా నాయకులు చెబుతున్నారని, మరి ఎవరూ విమర్శించవచ్చో వాళ్లే చెప్పాలన్నారు. జరిగిన ఘటనకు నైతిక బాధ్యత వహించాలని, ప్రధాని మోదీ, అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. విచ్ఛిన్నకర రాజకీయాలు చేయడం బీజేపీకి అలవాటని, కాంగ్రెస్ ఎప్పుడూ దేశ ఐక్యతనే కాంక్షిస్తుందని, ఇదే విషయాన్ని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జమ్మూ కాశ్మీర్ వెళ్లి స్పష్టం చేయడం జరిగిందన్నారు. సైన్యంలో లక్షా 80 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా అమిత్ షా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. చాలా మంది నిరుద్యోగులు సైన్యం చేరడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. భద్రతా వైఫల్యాలు, లోపాలపై చర్చించి తగిన విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మోతా శారద మాట్లాడుతూ మోదీ ఇంట్లో గెలవలేక పోయారని అందుకే కుటుంబాన్ని వదిలేసి తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తున్న బీజేపీకి త్వరలోనే ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని, వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. సమావేశంలో పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులు షేక్ లలిత, లీలా చౌదరి, మండూరి ఎస్తేర్, కమలకుమరి, చౌటుపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వానపల్లి లో అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం



కొత్తపేట ఏప్రిల్ 26 మనం న్యూస్. కొత్తపేట మండలం వానపల్లి రామ్మోహన్ పేటలో అక్రమంగా మద్యం బాటిళ్లను విక్రయిస్తున్నారన్న సమాచారం తో శుక్రవారం రాత్రి కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర సిబ్బంది తో కలిసి దాడి చేసి రూ 20వేలు రూపాయలు విలువచేసే 110 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్. విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేట పోలీస్ స్టేషన్లో శనివారం సి ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న కుంచే రమేష్ అనే వ్యక్తి పోలీసులను చూసి పరారైనట్లు చెప్పారు. అతని సెల్ ఫోను, మద్యం బాటిళ్ల విక్రయించిన సొమ్ము రూ 6272 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పరారైన రమేష్ ను త్వరలో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు సీఐ విద్యాసాగర్ చెప్పారు.

## డాక్టర్ స్వరాజ్యం వీరమాచినేని కి అభినందనలు



హనుమాన్ జంక్షన్: ఏప్రిల్ 26 మనం న్యూస్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఒక పేషంట్ గుండెపోటుకు యాంజియోప్లాస్టీ మరియు స్టెంటింగ్ చేసిన డాక్టర్ స్వరాజ్యం వీరమాచినేని. పూర్తిగా కోలుకున్నందుకు ఆ పెషేంట్ కుటుంబ సభ్యులు విజయవాడ స్వరా హాస్పిటల్లో కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ అయిన డాక్టర్ స్వరాజ్యం వీరమాచనేని సత్కరించారు.ఒక పేషంట్ కుటుంబం వైద్యం చేసిన డాక్టర్ నుసత్కరించడం ఇదే ప్రథమమేమో.ఈ సందర్భంగా తల్లిదండ్రులు వీరమాచినేని సత్యప్రసాద్, శ్రీదేవి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గర్వంగా ఉందన్నారు.

## నున్న పోలీసు స్టేషన్ పరిదిలోని వాంబే కాలనీలో కార్డన్ సెర్చ్







విజయవాడ సెంట్రల్ 26 ( మనం న్యూస్ ) ఎన్.టి.ఆర్.జిల్లా విజయవాడ నందు శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాల మేరకు ఇన్ చార్జ్ జి. గుణ్ణం రామకృష్ణ , నార్త్ డా.కె. ప్రవంతి రాయ్, పశ్చిమ జోన్ ఇన్స్పెక్టర్లు కృష్ణ మోహన్, బి.వెంకటేశ్వర్లు, లక్ష్మి నారాయణ, చిన్న కొండల రావు , గురుప్రకాష్ వారి సిబ్బందితో మొత్తం 100 మంది అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ లోని నార్త్ డివిజన్, నున్న పోలీసు స్టేషన్ పరిదిలోని వాంబేకాలనీ ఎ బ్లాక్ పరిసర ప్రాంతాలలో ఈ రోజు తెల్లవారుజము 05.00 గంటల నుండి 08.00 కార్డన్ %డ% సెర్చ్ నిర్వహించడం జరిగింది తనిఖీలలో 73 వాహనాలను తనిఖీ చేయగా సరైన పత్రాలు లేని 16 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. సుమారు 512 ఫ్లాట్ లను మరియు 1042 మంది నివాసితులను తనిఖీ చేసి వారిలో ఐరీస్ వాహనం ద్వారా 83 మందిని తనిఖీ చేసి ఇద్దరు రౌడీ షీటర్లు, ఒక క్రైమ్ సస్పెక్ట్ షీటర్ మరియు ఇద్ధరు పాత కేసులలో నింధితులను మొత్తం 5 మందిని గుర్తించడం జరిగింది ఈ సందర్భంగా గుణ్ణం రామకృష్ణ మాట్లాడుతూ.... నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేయడం జరుగుతుందని, గంజాయి, ఇతర మత్తు పధార్ధాల విక్రయాలు మరియు వినియోగంపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, రాత్రి సమయాలలో చిన్న చిన్న సంఘటనలు పెద్ద సంఘటనలుగా ప్రజల్లో వ్యాప్తి చెందుతుంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి ప్రతి రోజూ అన్నీ ముఖ్య ప్రదేశాలలో కార్డన్ %డ% సెర్చ్, ఆకస్మిక తనిఖీలు, వాహన తనిఖీలు, డ్రంక్ %డ% డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగ్తుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి ఘర్షణలకు ఆస్కారం లేకుండా, అసత్య ప్రచారాలు నియంత్రించేలా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇకనుంచి తరచుగా కార్డరన్ సెర్చ్ నిర్వహించడంతోపాటు అన్ని ప్రాంతాల్లో తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ జరుగుతుంది. నేరాలు, ఘర్షణలు నియంత్రణకు పూర్తిస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది

# సచివాలయ ఏఎన్ఎం లకు... పదోన్నతల పై హర్షం

- వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ధన్యవాదాలు
- ఎన్జీజీఓ నేతలు డిఎస్ఎన్ రెడ్డి, పి. రమేష్





విజయవాడ ఏప్రిల్ 26 మనం బ్యూరో గ్రామ, వార్డు సచివాలయాలలో వైద్య ఆరోగ్యశాఖ విభాగంలో విధులు నిర్వహిస్తున్న గ్రేడ్-3 ఏఎన్ఎం లకుఏఎన్ఎం లుగా పదోన్నతులు కల్పించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఎపి ఎన్ జి జి ఒ అసోసియేషన్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సంఘ నాయకులు డి.సత్యనారాయణ రెడ్డి పి.రమేష్ తెలిపారు .గ్రామ వార్డు సచివాలయ లో సేవలందిస్తున్న ఎ ఎన్ ఏమ్ లకు పదోన్నతులు కల్పించాలని ఎంజీజీఓ నాయకులు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఈ నేపద్యం లో శనివారం 270 మంది వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు ఏఎన్ఎంలుగా పదోన్నతి లభించింది. తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి వేగవంతమైన చర్యలు తీసుకున్న ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శర్మిష్ఠ ను మచిలీపట్నంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు డి. సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు జి. రామకృష్ణ, కార్యదర్శి పి. రమేష్ మాట్లాడుతూగ్రేడ్-3 ఎఎన్ఎంల విషయంలో సీనియారిటీ జాబితాలు చాలాసార్లు మారినందున, ఉద్యోగులలో అనేక సందేహాలు అనుమానాలు తలెత్తుతున్న అంశాన్నిఎఎన్ఎంలు (ఎంపిహెచ్ఎ., ఎఫ్)పోస్టులకు పదోన్నతులు ఇవ్వడంలో ఆలస్యం కారణంగా తదుపరి ప్రమోషన్లు ఆలస్యం కావడమే కాకుండా జోనల్ సీనియారిటీలో కూడా వారు వెనుకబడి పోతున్న అంశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. తాము అభ్యర్థించిన అంశాలను డాక్టర్ శర్మిష్ఠ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.పదోన్నతులు పొందిన ఎ ఎన్ ఎం లు మరింత సమర్థవంతంగా పారదర్శకమైన సేవలు అందించి వైద్య ఆరోగ్య శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. డి ఎం అండ్ హెచ్ ఓ ను కలిసిన వారిలో ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.రామకృష్ణ విజయవాడ నగర అధ్యక్షుడు సి.వి.ఆర్. ప్రసాద్, కోశాధికారి ఎ.శ్రీనివాస్ ఏపీ తూర్పు కృష్ణ కార్యదర్శి ఎ.వెంకటేశ్వరరావు, కంకిపాడు తాలూకా యూనిట్ అధ్యక్షుడు పురుషోత్తంరాజు, వుయ్యూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

– కామినేని



కైకలూరు, ఏప్రిల్ 25, మనం ప్రతినిధి, మత్స్యకారుల సంక్షేమమే ఓటమి ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం చినతాడినాడ గ్రామంలో చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులికిచ్చే జీవనభృతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఈరోజు మత్స్యకారుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా చినతాడినాడ గ్రామంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి కూటమి నాయకులు పాలాభిషేకం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు జీవన భృతి పదివేల రూపాయలు ఇచ్చేవారని దానిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డబల్ చేసి 20 వేల రూపాయలు ఈరోజు సుమారు లక్ష 30 వేల మంది మత్స్యకారుల ఖాతాలలో 258 కోట్ల రూపాయలు వారి ఖాతాలో జమ చేశారని అలాగే రాబోయే రోజుల్లో ఆదరణ 3 పథకం ద్వారా రాష్ట్రంలోని మత్స్యకారులందరికీ వేట పరికరాలైన వలలు పడవలు ఇవ్వబోతున్నారని తెలిపారు. సొర్ర అరవింద్ మోకా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు కాలేదని చంద్రబాబు నాయకత్వంలో 50 సంవత్సరాల నిండిన మత్స్యకారులు పెన్షన్ సదుపాయం కల్పించారని ఎన్నికల హామీలో భాగంగా జీవనభృతి 20 వేలు పెంచి జమ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిడిమిల్లి శ్రీనివాసరావు, కొల్లాటి శ్రీనివాసరావు, సంగాని రామకృష్ణ, నడకుదుటి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కొత్తపల్లి బంగార్రాజు, పెనుమత్స రాము, పిన్నమి రాజు, రామకృష్ణ రాజు, చేబ్రోలు శ్రీనివాస్ రావు, పామర్తి సత్యనారాయణ, పరసా మురళీకృష్ణ, రేమల్లి రాజేష్, లేళ్ల జార్జి చక్రవర్తి, వాటాల దుర్గరాజు, కొల్లాటి పెద్దిరాజు, లేళ్ల పెంటయ్య, నందమూరి బోసు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



మైలవరం ఏప్రిల్ 26 మనం న్యూస్:లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో జాతీయ సేవా పథకం మరియు ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో "మాదకద్రవ్య వ్యసనం" పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొహిబిషన్ ఎక్సయిజ్ డిపార్ట్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత జీవితాలను చిత్తు చేస్తున్నాయిని మత్తు పదార్ధాలతో విద్యార్థులు విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు అలాగే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని, జీవితాన్ని కాపాడుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడుతూ ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనదని ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావకాలు. కొంతమంది డ్రగ్స్ కోసం నేరాలు చేసేందుకు కూడా బాధితులు వెనకాడరని స్నేహితులు, బాంధవ్యాలను మరిచి ఒంటరిగా కుంగిపోయి మత్తు పదార్థాలు ఎక్కువ వాడటం వల్ల చివరికి ఆత్మహత్యలకు కూడా దారితీయొవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు , వైస్ ప్రిన్సిపాల్ .బి.రమేష్ రెడ్డి, డీన్స్ , విభాగాధిపతులు, యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి బి.శివహరి ప్రసాద్, ఈగల్ క్లబ్ కో ఆర్డినేటర్ శీలం శ్రీనివాసరెడ్డి వివిధ విభాగాల యన్.యస్.యస్ కో ఆర్డినేటర్లు , 300 మంది విద్యార్థులు హాజరు అయ్యారని తెలిపారు.

## నియోజకవర్గంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు





కైకలూరు, ఏప్రిల్ 25,మనం ప్రతినిధి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ డి.ఎస్.పి డి. శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు రూరల్ సీఐ, వి. రవికుమార్ ఆధ్వర్యంలోఈ రోజు కైకలూరు రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కలిదిండి, మండవల్లి, కైకలూరు రూరల్, ముదినేపల్లి,పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు మరియు సిబ్బంది స్పెషల్ డ్రైవ్, మరియు హెల్మెట్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చి వారు ఏమైనా రోడ్ యాక్సిడెంట్ చేసినట్లయితే ఆ పిల్లల మీద కూడా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయబడుతుంది. యాక్సిడెంట్ చేసిన బండి ఎవరి పేరు మీద ఉంటుందో వారి మీద కూడా కేసు నమోదు చేయబడుతుందని తెలిపారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలు రోడ్డుమీద పోలీసు వారికి పట్టుబడితే వారి తల్లిదండ్రుల మీద కూడా కేసు నమోదు చేయను. మోటర్ వెహికల్ చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్ బాలురు/ బాలికలు వాహనాలు నడిపినట్లయితే, వాహన యజమాని పై మరియు తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. అందులో భాగంగా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణాలు కాపాడుతుందని, పలు వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు రూరల్ సర్కిల్ ఎస్సై లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వయోవృద్ధులను కుమారులు తప్పనిసరిగా చూడాల్సిందే

కలెక్టర్ ప్రశాంతి



రాజమండ్రి ఏప్రిల్ 26 మనం బ్యూరోసీనియర్ సిటిజన్ యాక్ట్-తూర్పు గోదావరి జిల్లా-కొవ్వూరు డివిజన్ -దేవరపల్లి మండలంయాదవోలు గ్రామము నకు చెందిన కోలా వరలక్ష్మి , భర్త: కృష్ణమూర్తి వారి ద్వారా తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ ట్రిబ్యునల్ నందు నమోదు కాబడిన కేసు విషయమై శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ లో ఆర్డీవో రాణి సుస్మిత, ఫిర్యాదు దారుని సమక్షంలో కేసు విషయమై కోర్టు నిర్వహించడం జరిగింది. ఇందుకు సంబంధించి గతంలో జారీ చేసిన ఉత్తర్వులు అమలు పై సమగ్ర నివేదిక ఆధారంగా విచారణ చేపట్టడం జరిగిందన్నారు. తల్లితండ్రులను వృద్ధాప్య దశలో చూడకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని ఆరోపణలను అనుసరించి ఇద్దరు పిల్లలు ప్రతి నెల ఐదు వేలు చెరో రెండు వేల ఐదు వందల రూపాయలు చెల్లించాలని ఆదేశించడం జరిగింది. ఇందుకు సంబంధించి సమగ్ర నివేదికను అందచేయాలని ఆర్డీవో ప్రాథమిక ట్రిబ్యునల్ అధికారి రాణి సుస్మిత ను కలెక్టర్ ఆదేశించారు.

## హార్బర్ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం

రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి



యు. కొత్తపల్లి ఏప్రిల్ 26( మనం న్యూస్) ఉప్పాడ రామన్నపాలెం సమీపం వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్ ను రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మా మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి సి జనార్దన్ రెడ్డి శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా టిడిపి పిఠాపురం నియోజవర్గం ఇంచార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ హార్బర్ వలన పలు సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు గత వైసిపి పరిపాలనలో మినీ ఆర్బర్ పనుల్లో అనేక సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 361 కోట్ల రూపాయలు హార్బర్ పనులకు నిధులు విడుదల చేయడం జరిగిందని మంత్రకు వివరించారు అనంతరం మత్స్యకార నాయకులు హార్బర్ నిర్మించిన విధానం తప్పని దీనివల్ల వేటకు వెళ్లి తిరిగి వస్తున్న మత్స్యకారులు గట్టును ఢీకొని బోట్లు ధ్వంసం అవుతున్నాయని అంతే కాకుండా మత్స్యకారులు మృత్యువాత పడుతున్నారని సమస్యలను వివరించారు దీంతో ఆయన స్పందించి హార్బర్లో తలెత్తుతున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు 5 నెలల్లో ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని మత్స్యకారుల వేట నిషేధ సమయంలో ఇస్తున్న భృతిని పదివేల నుండి 20000 చేయడం జరిగిందని ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు భృతిని పెంచడం జరిగిందన్నారు తొలిత హార్బరకు విచ్చేసిన రాష్ట్రమంత్రికి పిఠాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ సాలువా కప్పి సాదరంగా ఆహ్వానించి టిడిపి, జనసేన నాయకులను పరిచయం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనిశెట్టి సత్యానంద రెడ్డి, చోడిపల్లి ప్రసాద్, సనపయ్య, జగన్నాథం, జనసేన నాయకులు సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, పల్లేటి బాపన్న దొర, ధన బాబు, తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వాడపల్లి దేవాలయానికి భక్తుల ప్రవాహం

వేసవి సెలవుల ప్రభావం





ఆత్రేయపురం ఏప్రిల్ 26 మనం న్యూస్ ఏడు శని వారాల వెంకన్న దర్శనం.. ఏడేడు జన్మల పుణ్యఫలం నినాదంతో కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. వందల సంఖ్యలో ప్రారంభమైన ఏడు శనివారాలు భక్తులు ఇప్పుడు వేల సంఖ్యలోకి చేరిపోయారు. తెలుగు రాష్ట్రాల నుంచి రైళ్లు, ఆర్టీసీ ప్రైవేటు బస్సులు, కార్లు,ఆటోలు,వ్యాన్లు, మోటార్ సైకిళ్ళు పై వేలాదిగా భక్తులు తరలివొస్తున్నారు. వీరే గాక స్థానికంగా నలభై ఏభై కిలోమీటర్ల నుంచి కూడా కాలినడకన స్వామివారి ఆలయానికి వచ్చి మొక్కలు తీర్చుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలకు వేసవి సెలవు ప్రకటించడంతో ఈ భక్తుల సంఖ్య మరింత పెరిగింది. గోదావరి ప్రవాహంలా వెంకన్న ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. గౌతమి గోదావరికి పశ్చిమ వైపున పచ్చని పంట పొలాల మధ్య ఈ స్వామి వారి ఆలయం కొలువుదీరి ఉంటుంది. కేరళ తరహాలో కోనసీమ అందాలు ఉంటాయి. ఆ కోనసీమ అందాలు చూడడానికి రెండు కళ్ళు చాలవంటే అతిశయోక్తి కాదు.అటువంటి అందాలరాశులు ఉండే ప్రాంతాలలో ఆత్రేయపురం మండలం ఒకటి. ఆకాశానికి ఎగిసిపడే కొబ్బరి చెట్లు.. పచ్చని తివాచీ పరిచినట్లుగా ఉండే వరి పొలాలు.. గలగల పారే పంట కాలువలు. ఈ ఆహ్లాదకరమైన అందాలను తిలకించడానికి దూర ప్రాంతాల నుంచి కూడా పర్యాటకులు తరలి వస్తుంటారు.అయితే అలాంటి పర్యాటక ప్రాంతంలో ఈ వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం ఉండడం విశేషం. దేవాలయాలకు పర్యాటక రంగం తోడైతే ఇక ఆ క్షేత్రాలకు తిరిగే ఉండదు. ఎన్నిసార్లు వెళ్లినా మళ్లీ మళ్లీ వెళ్లాలనిపించే ప్రాంతాలవుతాయి. ఇప్పుడు వాడపల్లి దేవాలయం పరిస్థితి కూడా అదే.వారానికి ఒక రూపంలో ఈ వెంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనమిస్తుంటారు.స్వామి వారి పూల,పండ్ల అలంకరణ ఈ ఆలయానికి ప్రత్యేకత. అందువల్లే ఈ స్వామివారిని ఎన్ని సార్లు చూసిన మళ్లీ మళ్లీ చూడాలనిపిస్తుంది.దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఆ స్వామి వారిని తనివితీరా చూసి భక్తితో పరవశించిపోతారు. అప్పటి వరకు ఎంతో కష్టపడి ఇక్కడకి చేరుకున్న వారంతా ఎక్కడా దొరకని ఆనందంతో ఏదో తెలియని అనుభూతిని పొందగలుగుతున్నారు. అందుకని ఎంత వ్యయప్రయాసలు పడినా ఇక్కడికి రాగలుగుతున్నారు..కాదుకాదు స్వామి వారు రప్పించుకోగలుగుతున్నారు.ఈ స్వామివారి అలంకరణే కాదు ఆలయ రూపు రేఖలు కూడా వారం మారు వారం మారిపోతున్నాయంటే అతిశయోక్తి కాదు. నెలా రెండు నెలల తర్వాత ఎవరైనా ఈ ఆలయానికి వెళితే ఊహించని మార్పులు కనిపిస్తున్నాయి. అంటే అంతగా ఆలయ అభివృద్ధి సాధిస్తుంది.గత దశాబ్దన్నర కాలంగా ఈ ఆలయానికి ఎక్కడలేని మహర్దశ కనిపిస్తుంది. భక్తుల సంఖ్య రోజురోజుకి పెరుగు పోతుండడంతో అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించవలసి వస్తుంది.టిక్కెట్లు ధరలు పెంచినప్పటికీ ఏమాత్రం వెనకాడకుండా స్వామివారి దర్శనానికి భక్తులు పోటీపడుతున్నారు.ఈ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు రూ. 1,116 వేదార్చినం టిక్కెట్లు ద్వారా రూ.15,51,240 ఆదాయం రావడం ఇందుకు నిదర్శనంగా పేర్కోవచ్చు.అలాగే రూ 200 విశిష్ట దర్శనం టిక్కెట్లు ద్వారా రూ.12,73,200 రాగా రూ 50 లు ప్రత్యేక దర్శనం ద్వారా రూ.7,74,450 లు వచ్చాయి. హుండీ కాకుండా టిక్కెట్లు, ఆన్ లైన్ విరాళాలుగా సాయంత్రానికి రూ.49,60,411 ఆదాయం సమకూరింది.దీన్ని బట్టి ఆలయంకు వచ్చే భక్తులు తాకిడి ఎలా ఉంటుందో స్పష్టమవుతుంది. శనివారం వస్తుందంటే చాలు వాడపల్లి పరిసర ప్రాంతాలన్నీ తిరునాళ్ళను తలదన్నేలా కనువిందు చేస్తున్నాయి. కోనసీమ ముఖ ద్వారం రావులపాలెం మొదలుకొని వాడపల్లి.. ఆత్రేయపురం ఈ ప్రాంతాలన్నీ కూడా ఎక్కడలేని ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటున్నాయి. గోవింద నామ స్మరణలతో మార్మోగిపోతున్నాయి. ఆలయం చుట్టూ ఏడు సార్లు ప్రదక్షిణం కూడా ఇక్కడ ఓ ప్రత్యేకత. భక్తులు రాకపోకలు వల్ల ప్రదక్షణకు ఆటంకం కలుగుతుందని ఫ్లై ఓవర్ ను కూడా నిర్మించారు. అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకుని కూలర్లు,ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. వీటితోపాటు ఎక్కడికక్కడ కూలింగ్ వాటర్ ను భక్తులకు అందిస్తున్నారు. ఇందుకోసం ఆలయ ఉద్యోగులతో పాటు అనేక మంది మహిళలు సేవ చేయడానికి విచ్చేస్తున్నారు.ఇక్కడ భక్తులకు అందించే అన్నదానం కూడా విశేష ఆదరణ పొందింది. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రభుత్వం నుంచి నిధులు సమకూరుస్తున్నారు. అలాగే ఈ ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పనకు కూడా ఆయన ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ముదునూరి వెంకట్రాజు, ఈవో నల్లం సూర్య చక్రధర్ లు ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా ప్రతి శనివారం ఇక్కడికి వచ్చే వాహనాలు వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



గాంధీనగర్ ఏప్రిల్ 26 మనం న్యూస్):శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాతలు మోహన్ పబ్లికేషన్స్ రామచంద్ర రావు, పుప్పాల శ్యమంతిక ల సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, పబతి కృష్ణ, దత్తి జ్యోతి, గద్దల ధనలక్ష్మి, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బేడ (బుడ్గ) జంగం కులాన్ని ఎస్సి జాబితాలో కొనసాగించాలి

ఎపీ బేడ (బుడ్గ) జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం నాగేశ్వరరావు



గాంధీనగర్ ఏప్రిల్ 26 మనం న్యూస్: రాజ్యాంగ బద్దంగా ఉన్న బేడ (బుడ్గ) జంగం కులాన్ని ఎస్సి జాబితాలో గతంలో లాగానే కొనసాగించాలని ఎపీ బేడ (బుడ్గ) జంగం క్రమ సంఖ్య - 9 షెడ్యూల్ కులం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 1950వ సంవత్సరం నుంచి రాజ్యాంగ బద్దంగా ఎస్సి జాబితాలో కొనసాగుతున్నామని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా 2023 అక్టోబర్ 10 వ తేదీ వరకు కొనసాగినట్లు తెలిపారు. అయితే ఎస్సి వర్గీకరణ కు సంబంధం లేకుండా ఇప్పటి వరకు ఎస్సి జాబితాలోనే కొనసాగిన తమ కులాన్ని ఆన్ లైన్ లో నిలుపుదల చేయడం వల్ల తీరని అన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే విద్య, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో ఎస్సి జాబితా ద్వారా వచ్చే అవకాశాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్సి వర్గీకరణ విషయంలో ప్రభుత్వం తమ కులాన్ని గ్రూప్ - ఎ లో పెట్టి సామాజిక న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## డెలివరీ అసోసియేట్లు, డెలివరీ భాగస్వాములకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించనున్న అమెజాన్ ఇండియా



గాంధీనగర్ ఏప్రిల్ 26 మనం న్యూస్: ఈ ఏడాది చివరి నాటికి వరుస వైద్య శిబిరాల ద్వారా 80 వేల మందికి పైగా డెలివరీ అసోసియేట్లకు ఉచిత ఆరోగ్య వైద్య పరీక్షలు చేయిస్తామని అమెజాన్ ఇండియా ప్రకటించింది. తమిళనాడు, ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతాలలో ఇప్పటికే నాలుగు శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రారంభించిన ఈ ప్రయత్నంతో డెలివరీ అసోసియేట్లు, డెలివరీ భాగస్వాముల ఆరోగ్యం, భద్రత పట్ల అమెజాన్ నిబద్ధతను చాటిచెబుతుంది. ఈ వైద్య శిబిరాలను మార్ష్, కేర్ ఇన్సూరెన్స్ నిర్వహిస్తుండగా, కంటి పరీక్షలు, దంత పరీఓలు, బీఎంఐ అసెస్మెంట్లు, జనరల్ ఫిజిషియన్ సంప్రదింపులు వంటి అవసరమైన ఆరోగ్య సేవలను అందిస్తుంది. డెలివరీ అసోసియేట్లు, డెలివరీ భాగస్వాములు అమెజాన్ చివరి మైలు డెలివరీ స్టేషన్లలో ఏర్పాటు చేసే ఏదైనా శిబిరంలో ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు రుజువును దాఖలు చేయడం ద్వారా ఈ సేవలను పొందవచ్చు.

## రెండున్నర కోట్లతో పుల్లవ కాలువపై వంతెన నిర్మాణం






కైకలూరు, ఏప్రిల్ 25 మనం ప్రతినిధి కైకలూరు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు మండల ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్ అధ్యక్షతన నిర్వహించిన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్, మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు గ్రామపంచాయతీలలో త్రాగునీరు సమస్యలు లేకుండా చూడాలని, మంచినీటి చెరువులు నింపే బాధ్యత సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, నీటి సంఘం నాయకులు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. గోపవరం గ్రామంలో రెండున్నర కోట్లతో పుల్లవ కాలువ పై నూతనంగా వంతెన నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్న వెంటనే తమ దృష్టికి గాని అధికార యంత్రాంగ దృష్టికి గాని తీసుకువస్తే తక్షణం పరిష్కరిస్తామని తెలియజేసినారు. అనంతరం ఇటీవల వైస్ ఎంపీపీగా నూతనంగా ఎన్నికైన మంగినేని రామకృష్ణ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, జడ్పిటిసి సభ్యులు, పలు గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంచి ర్యాంకు సాధించటం హర్షనీయం




కైకలూరు, ఏప్రిల్ 25,మనం ప్రతినిధి, ఇటీవల పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన మండవల్లి మండలం లింగాల గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి బాస ధీరజ్ సాయి విశాల్ కు 587 మార్కులతో జిల్లాస్థాయి రెండవ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ విశాల్ ను అభినందించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇలా ర్యాంకులు సాధించటం హర్షనీయం. ప్రతి ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలల స్థాయిలో యూనిఫామ్, బ్యాగ్స్, బుక్స్, అందించి పిల్లలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వానికి రుణపడి ఉండాలని ప్రభుత్వం అందించే పథకాలను విద్యార్థులందరు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్ డి ఏ కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.